ANDHRA JYOTHI

25 APR 2020

## అధికారుల కృషి ప్రశంసనీయం

### ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి

యానాం. ఏప్రిల్ 24: యానాంలో ఒక్క పాజిటివ్ కేసు కూడా నమోదు కాకుండా పోలీసులు, అధికారులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. శుక్రవారం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో ఆయన విలేకరులతో మట్లాడారు. ప్రజల సహకారం లేనిదే కరోనా వైరస్ నియంత్రణ సాధ్యం కాదన్నారు. అనంతరం యానాంలో వైరస్ నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అధికారులతో ఆయన సమీక్షించారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మల్లాడి పాల్గొని పుదుచ్చేరిలో కరోనా నియంత్రణకు చేపడుతున్న చర్యలను వివరించారు. ప్రత్యేక అధికారి రుద్రగౌడ్, పరిపాలనాధికారి శివరాజ్‌మీనా, ఎస్పీలు నల్లం కృష్ణరాయబాబు, భక్తవత్సలన్, సీఐ గూటం శివగణేష్ పాల్గొన్నారు.



యానాంలో యాదవ సంఘ సభ్యులకు నిత్యావసరాలు అందజేస్తున్న మంత్రి మల్లాడి కృష్ణారావు

**యానాం:** కృష్ణ యాదవ యువసేన సమకూర్చిన నిత్యావసరాల కిట్లను సంఘ సభ్యులకు మంత్రి మల్లాడి కృష్ణారావు అందజేశారు. మట్టా సురేష్‌బాబు, పెనుగొండ దుర్గబాబు, బీరమేను నాగేశ్వరరావు, పుట్టి ఏడుకొండలు, పోన్న యేసుబాబు పాల్గొన్నారు. కరోనా వైరస్ నియంత్రణలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ సిబ్బందికి తెలగా అభ్యుదయ సంఘం గౌరవాధ్యక్షుడు నల్ల వెంకన్న, అధ్యక్షుడు గాజుల బ్రహ్మానందరావు, సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నారు.

ANDHRA PRABHA

25 APR 2020

## కరోనా నియంత్రణలో అధికారుల కృషి భేష్

### ..పుదుచ్చేరి ఆరోగ్య మంత్రి మల్లాడి

**యానాం, ప్రభన్యూస్ :**
యానాం నియోజకవర్గంలో కరోనా నియంత్రణకు పోలీసులు, అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమైని ప్రజలంతా వారికి పూర్తిగా సహకరించాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆర్ఎ ఒ ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. కరోనా నియంత్రణలోను, లాక్ డౌన్‌లో ఉన్న ప్రజానికానికి కష్టకాలంలో సహాయం అందించడంలోను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని అందరికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. యానాంలో పోలీసులు, అధికారుల కృషితో ఒక్క పాజిటివ్ కేసు సైతం నమోదు కాలేదన్నారు.

మత్స్యకారులుకు ఏప్రిల్ 15 నుంచి జూన్ 15వరకు 61 రోజుల వేటని షేధకాలంలో ఇచ్చే మొత్తాన్ని లాక్ డౌన్ కాలాన్ని సైతం లెక్కించి ఇప్పుడే అడ్వాన్సుగా ఇచ్చే విధంగా తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పుదుచ్చేరికి 7 నెలల కాలానికి జీ ఎస్టీ సొమ్ము జమకాలేదని దీంతో వచ్చే నెల ఉద్యోగ జీతాల చెల్లింపుకు చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే ప్రధానికి సమస్యను సిఎం నారాయణసామి తెలిపారన్నారు. ఈ సమావేశంలో ఆర్ ఎఒ మీనా పాల్గొన్నారు.

## సిబ్బందికి బిర్యాని ప్యాకెట్లు పంపిణీ



**యానాం, ప్రభన్యూస్ :** యానాం నియోజకవర్గంలో కరోనా వైరస్ నియంత్రణకు నిరంతరం విధులు నిర్వహిస్తున్న పలువురు సిబ్బందికి జివిఎస్ రెసిడెన్సి అధినేత తెలగా అభ్యుదయ సంఘం అధ్యక్షుడు రోటరీ క్లబ్ ఆఫ్ ఫ్రేంచ్ యానాం అధ్యక్షుడు గాజుల బ్రహ్మానందం (బాబి) బిర్యాని ప్యాకెట్లు పంపిణీ చేశారు స్థానికంగా రెవెన్యూ, ప్రభుత్వాసుపత్రి తదితర శాఖల వందలాదిమంది సిబ్బంది కరోనా వైరస్ నియంత్రణకు అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించి సిబ్బందిని అదే విధంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద వర్గాల ప్రజలను ఆదు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాటంశెట్టి రామమూర్తి తోట, రోటరీ క్లబ్ అఫ్ ఫ్రెంచ్ యానాం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ యువసేన ఆధ్వర్యంలో కిట్లు పంపిణీ

**యానాం, ప్రభ న్యూస్ :** యానాం శ్రీకృష్ణ చైతన్య యాదవ యువ సేవ ఆధ్వర్యంలో లాక్‌డౌన్ సందర్భంగా ఉపాధి లేని 500యాదవ కుటుంబాలకు 10రకాల కిరాణా సరుకులను శుక్రవారం పుదుచ్చేరి అరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు చేతుల మీద పంపిణీ చేశారు. యానాం ప్రాంతానికి చెందిన యాదవ ఉద్యోగులు, వ్యాపారస్తులు, సహకారంతో యువసేన, నాయకులు, యూత్ కలిసిసిద్ధం చేసిన కిట్టుల ను సిద్దం చేశారు. ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం భౌతిక సామాజిక దూరము పాటిస్తూ ఇంటింటికెళ్ళి వీటిని అందజేశారు.

ENADU

25 APR 2020

## వేరే ఊళ్ల నుంచి వస్తే క్వారంటైన్ తప్పనిసరి

**యానాం:** కరోనా వ్యాప్తి నేపథ్యంలో వేరే ఊళ్ల నుంచి యానాంకు వచ్చిన వాళ్లని ప్రభుత్వ క్వారంటైన్ గృహాలకు తరలించడం తప్పనిసరి చేశామని పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు శుక్రవారం తెలిపారు.

PRAJA SAKTHI
25 APR 2020

## పోలీసు, అధికారుల సేవలు భేష్

**యానాం :** యానాం నియోజకవర్గంలో కరోనా నియంత్రణకు పోలీసులు, అధికారుల సేవలు భేష్ అని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అభినందించారు. శుక్రవారం ఆయన ప్రాంతీయ పరిపాలనాధికారి ఛాంబర్లో విలేకర్లతో మాట్లాడారు. ఇతర ప్రాంతాల నుంచి యానానికి వచ్చే స్థానికులను క్వారం టైన్ చేయాలని సూచించారు.

## జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయం

**యానాం :** యానాం నియోజకవర్గంలో కరోనా వైరస్ నియంత్రణలో భాగంగా జర్నలిస్టులు నిత్యం అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని స్కైవిజన్ మాస్టర్ ఛానల్స్ అదినేత దంతులూరి వెంకటరాజు అన్నారు. గురువారం ఉదయం స్థానిక స్కైవిజన్ మాస్టర్ ఛానేల్ కార్యాలయంలో లాక్‌డౌన్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న యానాం, పరిసరప్రాంతంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

## ఫొటోగ్రాఫర్లను ఆదుకోవాలని వినతి

**యానాం :** యానాం నియోజకవర్గంలో గల ఫొటోగ్రాఫర్లను తక్షణమే ఆదుకోవాలని శుక్రవారం సంఘ సభ్యులు మంత్రి మల్లాడి కృష్ణారావుకు వినతి పత్రం అందించారు. చేతి వృత్తిదారులకు మాదిరిగా తమకూ సాయం అందించాలని సంఘం అధ్యక్షులు అహ్మద్, కార్యదర్శి కరీం తదితరులు కోరారు.